క్లుప్తంగా

13న ముగ్గుల పోటీ



నర్సంపేట : నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 13న పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించనున్న ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని శాంతి వనం గోకా లీలావతి ట్రస్ట్ చైర్మన్ గోక వినోద్, అధ్యక్షుడు గోక రామస్వామి కోరారు. పట్టణలోని శాంతివనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గోక లీలావతి పేరుతో 11 ఏళ్లుగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతేడాది 361 మంది పాల్గొన్నారని, ఈ ఏడాది 400 మందితో పోటీలు నిర్వహిస్తామని వివరించారు.

22న మహాకుంభాభిషేక మహోత్సవం



పర్వతగిరి : మండలంలోని అన్నారం గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22న ధ్వజ, శిఖర, కలశ ప్రతిష్ఠాయుక్త అష్టోత్తర శతకలశ మహాకుంభాభిషేక మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆలయంలో పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌గౌడ్, సర్పంచ్ యశోదబాబు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మదన్‌మోహన్, వార్డు సభ్యులు ఎస్‌కె.షబ్బీర్‌అలీ, జడల కృష్ణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీల ఎన్నిక

దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కమిటీలను శనివారం ఎన్నుకున్నారు. దుగ్గొండి అధ్యక్షుడిగా కొలిపాక బుచ్చయ్య, నాచినపల్లి అధ్యక్షుడిగా నాగర బోయిన చిన్న నర్సయ్య, వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా పొగాకు వెంకటేశ్వర్లు, చాపలబండ గ్రామశాఖ అధ్యక్షుడిగా అల్లాటి ప్రభు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నాయకులు పెండ్యాల రాజు, వలస రామ్మూర్తి, ఒలిగే నర్సింగరావు, మాదాసి సాంబయ్య, ఇంగోళి రాజేశ్వర్‌రావు, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

బిల్లు పెట్టకుంటే గుణపాఠం తప్పదు



దుగ్గొండి : ప్రస్తుత పార్లమెంటరీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకుంటే రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా అధ్యక్షుడు నమిండ్ల చిన్నస్వామి తెలిపారు. మండలంలోని తొగర్రాయిలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితబంధు పథకంలో అర్హులకు అన్యాయం జరుగుతోందని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను ఐఏఎస్ అధికారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల అధ్యక్షుడిగా హనుమకొండ బాబు, గ్రామ అధ్యక్షుడిగా చిలువేరు రాజేశ్వర్‌రావును ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు వీరస్వామి, వెంకటనర్సయ్య, యాకయ్య, కుమారస్వామి, చేరాలు, స్వామి, భిక్షపతి, లక్ష్మీనారాయణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం



ఖానాపురం : మండలంలోని రాగంపేట గ్రామంలో ముదిరాజ్ కులసంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన చదలవాడ బసవకుమార్–ఆశాకుమారి దంపతులు రూ.5,116లు విరాళం అందించారు. ఆలయ నిర్మాణం కోసం విరాళాల సేకరణ చేపట్టగా మండల కేంద్రంలో పలువురు సహకరించారు. కార్యక్రమంలో కులసంఘం బాధ్యులు ఐలేశ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి పరామర్శ

నర్సంపేట : పట్టణంలోని 18వ వార్డుకు చెందిన ఈదుల రాజు శనివారం మృతి చెందగా అతడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ పరామర్శించారు. తొలుత రాజు మృతదేహంపై నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజు మృతి పట్ల సంతాపం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవండ్ల రాంబాబు, రవిచారి, సుక్కరావు, రమేశ్, భూక్య బద్రి, సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై పట్టు సాధించాలి



పర్వతగిరి : విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న నోడల్ ఆఫీసర్, ఎంఈఓ

పర్వతగిరి : ప్రస్తుత పరిస్థితుల్లో ఆంగ్లంపై పట్టు సాధించాలని నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ జలీల్ తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో మండల స్థాయి స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్పించడానికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంఈఓ చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ స్పెల్ విజార్డ్ ద్వారా ఆంగ్ల భాషలో నైపుణ్యాన్ని పెంచుకోవచ్చని చెప్పారు. స్పెల్ విజార్డ్ కార్యక్రమ మండల ఇన్‌చార్జి ఎల్.వంశీమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆంగ్ల బోధన, నైపుణ్యాలకు సంబంధించి స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ కార్యక్రమాన్ని పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంతికిరణ్, వెంకటేశ్వర్లు, మాధవి, గైడ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని హైస్కూల్ స్పెల్ విజార్డ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ ఫోరమ్ మండల ఇన్‌చార్జ్ మదాడి అనుపమ మాట్లాడారు. విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలని కాంక్షించారు. ముఖ్యఅతిథిగా చెన్నారావుపేట స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రజనీ హాజరై మాట్లాడారు. మండల స్థాయి ప్రతిభావంతులు ఈనెల 22న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇంగ్లీష్ ఫోరమ్ మండల బాధ్యులు సంతోశ్‌కుమార్, వెంకటరామారావు, సరిత, అమీన, భిక్షపతి, మంజుల, సీఆర్పీ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో నిర్వహించిన స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీల సందర్భంగా సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి మాట్లాడారు. ఆంగ్ల భాషా పరిజ్ఞానం అత్యంత ఆవశ్యకమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేలా పోటీలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీర్ ఇక్బాల్ ఖాన్, బండారి రమేశ్, ముడుసు నర్సయ్య, వినయ్‌కుమార్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ అంశాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అజ్మీరా ఉమాదేవి వివరాలు వెల్లడించారు. మండల స్థాయిలో ప్రతిభావంతులు జిల్లాస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల భాస్కర్‌రావు, ఏబీఎస్.చార్యులు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని మొండ్రాయి గ్రామంలోని హైస్కూల్‌లో స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించగా హెచ్‌ఎం విజయ మాట్లాడారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎస్.సత్యం, సుస్మిత, ఎన్.మానస, ఎం.వెంకటేశ్ వ్యవహరించారు.

ఖానాపురం : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ఎల్టా ఆధ్వర్యంలో స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ మండల స్థాయి పోటీలు నిర్వహించారు. 12 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొనగా ప్రతిభావంతులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం దూలం రాజేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భార్గవి, జ్యోతి, ఎల్టా కన్వీనర్ ఆనంద్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, బాలాజీ పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రంలోని హైస్కూల్ స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎల్టా కన్వీనర్ మహేంద్రనాథ్, మహేశ్, కుమార్, రఘు, కరంచంద్, మాధవరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



నర్సంపేట రూరల్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు



పర్వతగిరి : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ చదువుల సత్యనారాయణ



నల్లబెల్లిలో..



ఖానాపురంలో..

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో డీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. డైరీలు ఉపాధ్యాయ వృత్తికి సూచకంగా పని చేస్తాయని తెలిపారు. ప్రభుత్వ జీఓలను తెలిపేందుకు డైరీలను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈఓ రత్నమాల, డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దార్ల రవీందర్, జిల్లా కార్యదర్శి కుసుమల్ల కొమ్మాలు, మండల శాఖ అధ్యక్షుడు సర్దార్, ప్రధాన కార్యదర్శి పూజారి రవి, దాసరి కుమారస్వామి, నాగేశ్వర్, సంతోశ్‌కుమార్, వెంకటేశ్వర ప్రసాద్, శోభన్‌బాబు, పాలడుగుల రాజేందర్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

పర్వతగిరి : మండల కేంద్రంలో యూటీఎఫ్ డైరీని ఎంఈఓ చదువుల సత్యనారాయణ శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. నిత్య జీవితంలో ఎదురయ్యే అనుభవాలను డైరీలో నిక్షిప్తం చేస్తే తప్పు ఒప్పులను సవరించుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఉపాధ్యాయుల సర్వీసుకు సంబంధించిన వివరాలు, ప్రభుత్వ ఉత్తర్వులతో డైరీ రూపొందించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారులు లింగారెడ్డి, చిట్యాల రమేశ్‌బాబు, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకిరి దామోదర్, మండల అధ్యక్షుడు పాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుండు కరుణాకర్, వరంగంటి సంపత్, పి.ప్రసాద్, రాజేంద్రప్రసాద్, పి.ప్రసన్నలక్ష్మి, కతీజిల్ కుబ్రా, సాంబయ్య, దుర్గాభవాని, శ్రీదేవి, చంద్రమౌళి, ఎండీ.జలీల్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెంలోని హైస్కూల్ ఆవరణలో యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ రవూఫ్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏ బకాయిలను చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవీందర్, ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు బయ్యా అర్జున్ సాగర్, కార్యదర్శి రాయబోస్, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, రమేశ్, నీలిమ, యాదగిరి, ఊర్మిళ పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రంలో యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఫెడరేషన్ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రావు ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సకాలంలో చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దూలం రాజేందర్, మండల కార్యదర్శి సత్యనారాయణ, విజయ, సోమలక్ష్మి, రవికుమార్, సరిత, సీతారాములు, శశికుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులపై కేసులు ఎత్తివేయాలి



కాశీబుగ్గ/కాజీపేట సెంటర్ : దళిత బాలికపై అత్యాచారం చేసిన ఇద్దరు యువకులను శిక్షించాలని కోరుతూ ధర్నా నిర్వహించిన క్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలపై బనాయించిన కేసులు ఎత్తివేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిల్స్‌కాలనీ పోలీసులు పార్టీ కార్యకర్తలను అరెస్ట్ చేసి మానసికంగా హింసిస్తున్నారని తెలిపారు. ఆ పార్టీ నాయకుడు కుసుమ సతీశ్ మాట్లాడుతూ నిందితుల అరెస్ట్ వివరాలను, నిందితులకు సహకరించిన వారి వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ పార్టీ కార్యవర్గ సభ్యులు రత్నం సతీశ్, సముద్రాల పరమేశ్వర్, అల్లం నాగరాజు, హరిశంకర్, వెంకట్ గౌడ్, బైరి శ్యాం, రజనీశ్, రాజేశ్, రఘునాథ్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మెళకువలు పాటిస్తే అధిక దిగుబడి

ఖానాపురం : పంటల సాగులో మెళకువలు పాటిస్తే అధిక దిగుబడి సాధించొచ్చని ఏఓ బోగ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యాసంగి సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. వరి పంట కాలంలో 100 కిలోల యూరియాను నాలుగు దఫాలుగా వాడితే గరిష్ఠ వినిమయం జరుగుతుందని, నేలతోపాటు పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని చెప్పారు. చీడపీడల బెడదను తగ్గించుకోవచ్చని తెలిపారు. లీటరు పీఎస్‌బీని 20 కిలోల మట్టి లేదా పశువుల పేడలో కలిపి మొదటి దుక్కిలో తేమ ఉన్నప్పుడు ఎకరా పొలంలో చల్లాలని సూచించారు. లీటరు పీఎస్‌బీ వాడకం ద్వారా పొలానికి అదుగు మందుగా చల్లే డీఏపీని అరబస్తా చల్లాలన్నారు. సూచనలు, సలహాల కోసం సంబంధిత క్లస్టర్ ఏఈఓలను సంప్రదించాలని కోరారు.

భూమిని పేదలకు పంచాలి



కట్టమల్లన్న ఆలయం వద్ద గుడిసెలు

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని 16వ డివిజన్‌లోని కట్టమల్లన్న ఆలయ సమీపంలోని సర్వే నెంబర్ 95లోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్ను సాంబయ్య డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆ సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో పేదలు శనివారం గుడిసెలు వేసుకున్నారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..


12.50 తులాల బంగారు ఆభరణాల చోరీ

సంగెం : మండలంలోని గవిచర్లలో పట్టపగలే ఇంటి తలుపులు తీసి బీరువా పగలగొట్టి 12.50 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసిన ఘటన శనివారం చోటు చేసుకుంది. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గుండెబోయిన యాదగిరి–ఆమని దంపతులు ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనుల కోసం బావి వద్ద వెళ్లి మధ్యాహ్నం వచ్చే సరికి తలుపు తీసి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని నెక్లెస్, హారం, కమ్మలు, బుట్టాలు, ఉంగరాలు మొత్తం 12.50 తులాల ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ వెంకటలక్ష్మి, క్రైం డీసీపీ పుష్ప, మామునూర్ సీఐ శ్రీనివాస్, సంగెం ఎస్సై పెండ్యాల దేవేందర్ ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. కాగా 3 నెలల క్రితం గ్రామానికి చెందిన గుండెబోయిన ఎల్లాగౌడ్ ఇంట్లో దొంగలు పడి రూ.10 వేల నగదు, సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లారు.

గాంధీనగర్‌లో..

మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ డాక్టర్ వనమాల రమేశ్ ఇంట్లో దొంగలు పడి 33 గ్రాముల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. గత డిసెంబర్ 18న ఆభరణాలను బీరువాలో ఉంచి ఈనెల 1న చూడగా కనిపించలేదు. ఈనెల 3న ఫిర్యాదు చేశారు.

ఎంపీటీసీ మృతి




హనుము నాయక్ (ఫైల్)

గీసుకొండ : మండలంలోని విశ్వనాథపురం గ్రామ ఎంపీటీసీ భూక్య హనుమునాయక్ (52) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. హనుమనాయక్ కుటుంబాన్ని ఎంపీపీ భీమగాని సౌజన్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, నాయకులు రడం భరత్, చాడ కొమురారెడ్డి, కొండేటి కొమురారెడ్డి, ఎలగొండ ప్రవీణ్, రహీం, దూల వెంకటేశ్వర్లు, ఆకుల రుద్రప్రసాద్, కూసం రమేశ్, ఎంపీటీసీలు భిక్షపతి, గోపాల్, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, తదితరులు పరామర్శించారు.

వార్డు సభ్యురాలు..

చెన్నారావుపేట : మండలంలోని వాయిల్ తండాకు చెందిన వార్డు సభ్యురాలు బానోత్ ఈరమ్మ గుండెపోటుతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. ఆమె కుటుంబాన్ని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్‌తోపాటు బీఆర్‌ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి పరామర్శించారు. తొలుత వారు ఈరమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ మండల నాయకులు భూక్య లింగం నాయక్ మృతురాలి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. పరామర్శించిన వారిలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, బాపునగర్ సర్పంచ్ బాదావత్ మంగమ్మ మేఘ్యానాయక్, తదితరులున్నారు.

చికిత్స పొందుతూ వివాహిత..



సంగెం : కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన వివాహిత చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, మృతురాలి కుటుంబీకుల కథనం ప్రకారం... మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన నన్వస మంజుల (33) ఈనెల 4న కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఆమెను తొలుత ఎంజీఎంలో చికిత్స చేయించారు. పరిస్థితి విషమిస్తుండగా హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతి చెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

సోషల్ స్టడీస్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రవి



జిల్లా ప్రధాన కార్యదర్శి రవి



కోశాధికారి రవికుమార్

చెన్నారావుపేట : వరంగల్ జిల్లా సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో చెన్నారావుపేట హైస్కూల్ సోషల్ ఉపాధ్యాయుడు పోలెపల్లి రవి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఉప్పరపల్లి హైస్కూల్ సోషల్ ఉపాధ్యాయుడు ఆమంచ రవికుమార్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఫ్లోరెన్స్, రజిని, ఉపాధ్యాయులు సిబ్బంది వారిని అభినందించారు.

మహిళా సంఘాలతో మిర్చి కొనుగోళ్లు



మాట్లాడుతున్న అడిషనల్ పీడీ గొట్టె శ్రీనివాస్

చెన్నారావుపేట : మహిళ సంఘాల ఆధ్వర్యంలో తేజ రకం మిర్చి కొనుగోలు చేస్తామని అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గొట్టె శ్రీనివాస్ తెలిపారు. మండల సమైక్య కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రామ సంఘాల ప్రతినిధులు, వీఓఏల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రేడింగ్ ఆధారంగా రైతుల కల్లాల్లోనే ధర నిర్ణయిస్తామని చెప్పారు. కాంటా జరిగిన వారం రోజుల్లో డబ్బులు చెల్లిస్తామన్నారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ దయాకర్ మాట్లాడుతూ మహిళలందరూ సంఘాల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. 60 ఏళ్లకుపైబడ్డ మహిళల కోసం ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సమావేశంలో బ్యాంకు లింకేజీ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అనిత, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, ఏపీఓ పరమాత్మ, ముక్కెర ఈశ్వర్, సీసీలు కట్టయ్య, వెంకటేశ్వర్లు, మంజుల, సుజాత, రజిత, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

కుటీర పరిశ్రమలతో ఆర్థికాభివృద్ధి



మహిళ సంఘాల సభ్యులతో ప్రజాప్రతినిధులు

వర్ధన్నపేట : మహిళలు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ (ఏజీఎఫ్) ఆధ్వర్యంలో మండలంలోని నల్లబెల్లిలో మహిళలకు రంగవల్లులు, క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఫౌండేషన్ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు సొంతంగా కుటీర పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా ఎదగాలని, అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముత్యం దేవేంద్ర సంపత్, సీసీలు గోలి కొమురయ్య, స్వామి, రైతుబంధు కోఆర్డినేటర్ యమునాచారి, అబుబాకర్, పాఠశాలల హెచ్‌ఎంలు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల రక్షణే పోలీసుల లక్ష్యం



మాట్లాడుతున్న సీఐ సదన్‌కుమార్

వర్ధన్నపేట : శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో ప్రజాచైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు. మండలంలోని కడారిగూడెంలో జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో సైబర్‌నేరాలు, మూఢనమ్మకాలపై శుక్రవారం రాత్రి పాటలు, నృత్యాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ప్రజలు మూఢనమ్మకాలు వీడాలని, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ ఇతరులకు అందించవద్దన్నారు. సంబంధం లేని వైబ్‌సైట్‌లు ఓపెన్ చేస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదు గల్లంతయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. మంత్రాలు ఉండవని, దొంగ బాబాలను నమ్మవద్దని తెలిపారు. గ్రామంలోని అనుమానితులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వాహనదారులు హెల్మెట్ ధరించడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నేరాల నివారణకు సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై రామారావు, సర్పంచ్ సతీశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో జాప్యం చేయొద్దు



ఖానాపురం : విద్యార్థులతో ఎంపీపీ ప్రకాశ్‌రావు



నల్లబెల్లి : పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ఖానాపురం : ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో జాప్యం చేయొద్దని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. మండలంలోని కొత్తూరులోని ప్రాథమిక, హైస్కూళ్లను శనివారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాలల్లో 'మన ఊరు–మన బడి'లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించి అసంపూర్తిగా ఉండటంతో అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. పనులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, నిర్లక్ష్యం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. త్వరగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూస రమ అశోక్‌యాదవ్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మణ్, కట్టయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని లెంకాలపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను, మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీఓ విజయ్‌కుమార్ పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, సుతారి రాంబాబు, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ మేకల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్



చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

రాయపర్తి : సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు అండగా నిలుస్తోందని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ తెలిపారు. మండలంలోని సన్నూరు, వెంకటేశ్వరపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. పేదలు సీఎంఆర్‌ఎఫ్, ఇతర అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహనాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పూస మధు, నాగపురి రాంబాబు, తౌడిశెట్టి రామారావు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, గొట్టం ప్రతాప్‌రెడ్డి, కంది ప్రభాకర్, బద్దం రంగారెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం



పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ రజని

నర్సంపేట : ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజని కిషన్ తెలిపారు. పట్టణంలోని 7వ వార్డులో చేపట్టిన బస్తీ దవాఖాన పనులకు శనివారం ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ మినుముల రాజు, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, కౌన్సిలర్లు రామసహాయం శ్రీదేవి సుధాకర్‌రెడ్డి, గందె రజిత చంద్రమౌళి, బోడ గోల్యానాయక్, దార్ల రమాదేవి, వార్డు అధ్యక్షుడు దొంగల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.